స్టేషన్‌ఘన్‌పూర్: రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే రాజయ్య



నర్మెట ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు



జనగామ: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు



దేవరుప్పుల: కామారెడ్డిగూడెంలో..



భక్తిశ్రద్ధలతో రంజాన్

ముస్లింలు శనివారం రంజాన్ పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిలు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా, మసీదుల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒక రినొకరు అలయ్–బలయ్‌తో ఈద్‌ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఈద్గాలో ముస్లింల రంజాన్ ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రఘునాథపల్లి: ఫతేషాపూర్‌లో..



జఫర్‌గఢ్: వేడుకల్లో పాల్గొన్న యువకులు



పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో..



చిల్పూరు: రాజవరం ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



లింగాలఘణపురం: నెల్లుట్లలో వేడుకల్లో జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి



బచ్చన్నపేట: బండనాగారంలో.. చిన్నారులు



ఘన్‌పూర్‌లో ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు

క్లుప్తంగా

ముస్లిం పేదలకు కానుకలు

దేవరుప్పుల: మండలంలోని నీర్మాలలో పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వ పరమైన రంజాన్ కానుకలను సర్పంచ్ మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మేడ కల్యాణి అందజేశారు. పల్ల సుందరం రెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి ,దయాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎండి అన్వర్ పాషా, బీ ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం



బచ్చన్నపేట: ప్రతి మనిషి ఆత్మ రక్షణకు, సంపూర్ణ ఆరోగ్యానికి కరాటే దోహదపడుతుందని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో వేద కరాటే అకాడమీ మాస్టర్ పిచ్చెట్టి విక్రమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ కేంద్రాన్ని ఆయన జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మితో కలిసి ప్రారంభించారు. సీఐ సర్వర్, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, మండల అధ్యక్షులు చెంద్రారెడ్డి, మాస్టర్‌లు చంద్రశేఖర్, రవి, సురేష్, పరమేశ్వర్, సమ్మయ్య, శ్రీధర్, వినయ్, ఆముదాల భూపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని నీర్మాలలో బోడ మల్లమ్మ చెందగా ఆ కుటుంబానికి బీఆర్ఎస్ మండల నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కొత్త జలంధర్‌రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, మేడ విద్య సాగర్, ఐలయ్య, చంద్రమౌళి, బాలస్వామి పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'

దేవరుప్పుల: అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వంగ పద్మ సూచించారు. శనివారం చిన్నమడూరులో మే నెల 3వ తేదీన తలపెట్టే కంటి వెలుగు ఆహ్వాన ప్రతులను ఆమె ఆవిష్కరించారు. అనంతరం స్థానిక హైస్కూల్‌లో ఉపాధి హామీ కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.

చలివేంద్రం ప్రారంభం

లింగాలఘణపురం: నెల్లుట్లలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు పాల్గొన్నారు.

పరామర్శ

జనగామ రూరల్: పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు ఎండీ గౌస్ తనకు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇల్లు వస్తుందో రాదో అన్న ఆవేదనతో మనస్థాపం చెంది శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందాడని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి అన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు జోగు ప్రకాష్, ఇళ్ల సాధన కమిటీ అధ్యక్షుడు కల్యాణం లింగం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణమే మృతిని కుటుంబానికి ఇల్లు ఇచ్చి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

లారీ బోల్తా..

లింగాలఘణపురం: మండలంలోని జనగామ –సూర్యాపేట రోడ్డులో వడిచర్ల సమీపంలో శనివారం ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడింది. సూర్యాపేట నుంచి జనగామ వైపు ఫ్లైఉడ్ లోడ్‌తో వస్తున్న లారీ ఒక్కసారిగా అదుపు తప్పడంతో బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

యువకుడికి తీవ్ర గాయాలు

జఫర్‌గఢ్: రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వేగంగా బైక్‌తో ఢీ కొట్టిన ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జఫర్‌గఢ్‌కు చెందిన బజ్జూరి దత్త అనే యువకుడు తన ఇంటి నుంచి రాత్రి సమయంలో బైక్‌పై నల్లబండ వైపు వర్ధన్నపేట రహదారి గుండా వెళ్తుండగా ఇదే సమయంలో సిమెంట్ ఇటుకల తయారీ వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టాడు. దీంతోతలకు, నడుముకు తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని వర్ధన్నపేట ఆస్పత్రికి తరలించగా అతని పరిస్థితి విషమంగా మారడంతో వరంగల్ ఆస్పత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

విజయవంతం చేయాలి

దేవరుప్పుల: ఈ నెల 25 వ తేదీన తలపెట్టిన బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ ఏరియాలో బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సభాస్థలిని పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ మండల సమన్వయకర్తలు పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, కోతి ప్రవీణ్, రామ్‌సింగ్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజు, మండల అధ్యక్ష, కార్యదర్శులు నవీన్‌నాయక్, నర్సింహస్వామి పాల్గొన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించాలి



బచ్చన్నపేట: బండనాగారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమణారెడ్డి



దేవరుప్పుల: నీర్మాలలో..



కొడకండ్ల: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట: అన్నదాతలు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని, కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించాలని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కట్కూర్, బండనాగారం, లక్ష్మాపూర్, బోనకొల్లూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను రాజు చేయడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి వారం రోజుల్లో డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్‌లు శివరాత్రి కవిత, నూకల నవ్యా, మీస అయిలుమల్లు, సీఈఓ బాలస్వామి, నాయకులు గిరబోయిన అంజయ్య పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరను సద్వినియోగం చేసుకోండి

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం వరిపంటకు కల్పించే గిటుబాటు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. శనివారం మండలంలోని దేవునిగుట్ట, నీర్మాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, బాలు, ఎంపీటీసీలు యాకు, మేడ కళ్యాణివెంకటేశ్వర్లు, పీఏసీఎస్, మార్కెట్ డైరెక్టర్‌లు కొత్త జలంధర్‌రెడ్డి, కూతాటీ నర్సింహులు, బాల్ బ్యాండ్మింటన్ రాష్ట్ర అసోసియేషన్ సభ్యుడు పల్ల సుందర్‌రామిరెడి, రైతుబంధు కోఆర్డినేటర్లు దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కొడకండ్ల: రైతులకు అన్ని విధాల వెన్నుదన్నుగా నిలుస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరను పొందాలన్నారు. ఎంపీపీ జ్యోతి, మార్కెట్ చైర్మన్ రాము, జెడ్పీటీసీ సత్తమ్మ, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, సర్పంచ్, ఎంపీటీసీలు మదుసూధన్, విజయలక్ష్మి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం



దేవరుప్పుల: రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సీతారాంపురంలోని ప్రేమ సదన్ అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు వీఆర్ఏ మహ్మద్ ఖాజాబీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యాకూబ్ పాషా, నజీర్ మియా, కహసీనా, సల్మా యాసిన్, మండల బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యకుడు యాకూబ్ పాల్గొన్నారు.

శిక్షణను వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఘన్‌పూర్ సీఐ రాఘవేందర్ అన్నారు. శనివారం వేసవి శిక్షణ శిబిరాన్ని సీఐ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు జీవన నైపుణ్యాలు అవసరమని, ఈ శిక్షణ శిబిరంలో చిత్రకళను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ కాళహస్తి, పీడీ శ్రీనివాష్, వేణుమాధవ్, వేదాంతచారి, రజినీకాంత్, జయంధర్, హేమాద్రి, మధుసూధనాచారి, ఉమారాణి, అరుణ్‌కుమార్, తిరుమలేష్, కుమార్, తిరుపతి పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ రాఘవేందర్

అవగాహన పెంచుకోవాలి



పల్లె దవాఖాన వద్ద విద్యార్థులు

చిల్పూరు: విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించేందుకే గ్రామ ఫీల్డ్ ట్రిప్ ఉద్దేశమని హెచ్ఎం రవీందర్‌రావు అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు రెండు రోజులుగా గ్రామంలోని బ్యాంకులో లావాదేవీలు, జీపీ గ్రామసభల నిర్వహణ, పల్లె దవాఖానలో రోగులకు ఇచ్చే వైద్యం, చేనేత కార్మికులు దుస్తులు ఎలా నేస్తారో అవగాహన కల్పించారు. కాగా, ఫీల్డ్ ట్రిప్ ముగింపులో హెచ్ఎం మాట్లాడుతూ చదువుతోపాటు వారంలో ఒకరోజు గ్రామంలో ఏమి జరుగుతుందో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, వంశీకృష్ణ, షమీమ్‌సుల్తానా, స్వప్న, ఉమారాణి, రజిత, అరుణ పాల్గొన్నారు.

వైభవంగా మాతమ్మ పండుగ



మాతమ్మకు పట్టు వస్త్రాలను తీసుకెళ్తున్న బళ్ల శ్రీనివాస్

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్‌లో మాతమ్మ పండుగను గ్రామ దళిత కుటుంబాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం మాతమ్మ గుడి వద్ద బైండ్ల వారిచే అమ్మవారి కథాపురాణాలను చెబుతూ అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు బళ్ల శ్రీనివాస్ గ్రామస్తులకు అన్నదానం, మాతమ్మ దేవతకు పట్టు వస్త్రాలను సమర్పించారు. పండుగ మూడురోజులు సాగనుంది. కుదునూరి పాండు, బోయ సత్తయ్య, శికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఎల్లమ్మ దేవాలయం ముస్తాబు

- నేటి నుంచి శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలు



ముస్తాబైన రేణుకా ఎల్లమ్మ దేవాలయం, (ఇన్‌సెట్‌లో) రేణుకా ఎల్లమ్మ విగ్రహం

స్టేషన్‌ఘన్‌పూర్: నేటి నుంచి మండలంలోని పాంనూర్‌లో నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. దేవాలయానికి సున్నం, రంగులు వేయడంతో పాటు ఆలయ ప్రాంగణంలో చలువపందిళ్లతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోతి రేణుకరాములు, ఎంపీటీసీ ఇనుగాల రజిత రాజిరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్‌రెడ్డి మాట్లాడారు. ప్రతీ ఐదేళ్లకు ఒక్కసారి గ్రామంలో గౌడ కులస్తులతో పాటు ఇతర అన్ని కులాల వారు కలిసి శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 23 నుంచి 25వరకు కల్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాన ఘట్టమైన ఎల్లమ్మ బోనాలు, కల్యాణం ఈనెల 24న నిర్వహిస్తారని, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

అన్నదాతను ముంచిన అకాల వర్షం



జనగామ రూరల్: వడ్లకొండ ధాన్యం సెంటర్‌లో పోటెత్తిన వరద



జనగామ: చీటకోడూరు రోడ్డు పీఏసీఎస్ సెంటర్‌లో తడిసిన ధాన్యం



రఘునాథపల్లి: ఐకేపీ కేంద్రంలో ధాన్యం రాశులపై పరదాలు కప్పుతున్న రైతులు

- వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు, మామిడి తోటలకు తీవ్ర నష్టం



జనగామ: ధాన్యం కుప్పలపై చీరలు కప్పుతున్న మహిళా రైతులు



బచ్చన్నపేట: ఎద్దుగూడెం రూట్‌లో వరిపంటను కప్పేసిన వడగళ్లు

జనగామరూరల్/బచ్చన్నపేట/రఘునాథపల్లి/చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్ : జనగామ మండల పరిధి చీటకోడూరు, పెద్దపహాడ్, మరిగడి, శామీర్‌పేట, ఓబుల్‌కేశ్వాపూర్, ఎర్రకుంటతండా, వడ్లకొండ, గానుగుపహాడ్, చౌడారం, గోపిరాజుపల్లి తదితర గ్రామాల్లో గంట పాటు కురిసిన వడగళ్ల వానతో 4 వేల ఎకరాలకు పైగా కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతింది. వెయ్యి ఎకరాల్లోని తోటల్లో మామిడి కాయలు రాలినట్లు ప్రాథమిక సమాచారం. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పినా వరదతో నష్టం తప్పలేదు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట, దబ్బగుంటపల్లి, నాగిరెడ్డిపల్లి, గంగాపురం, కొన్నె, ఎద్దుగూడెం, లింగంపల్లి, పడమటికేశ్వాపూర్, రామచంద్రాపురం, సాల్వాపూర్, మొండికుంట, మన్‌సాన్‌పల్లి తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట 90శాతం దెబ్బతింది, మామిడికి తీవ్ర నష్టం జరిగింది. ఇక్కడ సుమారు 5 కిలోల బరువు ఉన్న వడగళ్లు పడడంతో వరి పంట ధ్వంసమైంది.

రఘునాథపల్లిలో..

మండలంలోని చాలా గ్రామాల్లో ఈదురు గాలులతో కురిసిన వడగళ్ల వర్షంతో లక్షలాది రూపాయల విలువైన పంట ధ్వంసమైంది. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది.

చిల్పూరులో..

ఫతేషాపూర్, కృష్ణాజీగూడెం తదితర గ్రామాల్లో దంచి కొట్టిన వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోగా, కోతకు వచ్చిన గింజలు నేలరాలాయి.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

తానేదార్‌పల్లి, ఇప్పగూడెం, సముద్రాల, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం తదితర గ్రామాల్లో వడగళ్ల కారణంగా కోతకు వచ్చిన వరి పొలాల్లో గింజలు నేలరాలాయి. దేవరుప్పులలో ఓ మోస్తరు వర్షం కురిసింది.